
# Awareness Programme

## (In View of Sardar Vallabhbhai Patel Birth Anniversary)

## 31st October, 2019

## Organized by: NCC





Dr. V. Narayana Rao, Principal addressing the students about Sardar Vallabhbhai Patel



Students at the Programme





Pledge

# Awareness Programme

# (In View of Sardar Vallabhbhai Patel Birth Anniversary)

# 31st October, 2019

## REPORT

National Unity Day on 31st October, 2019 to commemorate the birth anniversary of Sardar Vallabh Bhai Patel. This event was organized by the members of National Cadet Corps of the college. This event will not only carry the message of "Unity in Diversity" but also permeate the youth with values assimilated by the knowledge and respect about the country's diverse legacy. There was an active participation of students and staff members in organizing the event and also pronounced involvement as goodwill ambassador in spreading the message about national safety, security and unity.

The students took the pledge to preserve the unity and integrity of the nation and spread this message among the countrymen. The Programme Officer administered the oath to the NSS volunteers.

**Pledge Ceremony**

The throng of activities started with a pledge or oath taking ceremony that embarked the spirit of unity among the fellow students. The following pledge had been taken by the students:

**"I solemnly pledge that I dedicate myself to preserve the unity, integrity and security of Nation and also strive hard to spread this message among my fellow countrymen. I take this Pledge in Spirit of unification of my country which was made possible by the vision and actions of late Sardar Vallabhbhai Patel. I also solemnly resolve to make my own contribution to ensure internal security of my Country"**

# NEWSPAPER CLIPPINGS

# పటేల్ కృషితోనే ఐక్యతా స్ఫూర్తి

విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 31: దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కొనసాగించిన కృషి ఫలితంగానే ఐక్యతా స్ఫూర్తి కొనసాగుతుందని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలను ఆ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఒకే నాగరికత, సంస్కృతి కలిగిన అతి పెద్ద భూభాగం భారతదేశ ప్రాంతమన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి వివిధ రాష్ట్రాల్లో ఉన్న వందలాది సంస్థానాలను దేశంలో విలీనం చేయటంలో సర్దార్ పటేల్ చూపిన తెగువ అమోఘమన్నారు. తొలుత పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా ప్రిన్సిపాల్ నారాయణరావు విద్యార్థులతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో జూనియన్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు జే పాండు రంగారావు, కే ప్రకాష్, ఎం సాంబశివరావుతదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులతో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయిస్తున్న డా. నారాయణరావు




విద్యార్థినీ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

# పటేల్ కృషితోనే ఐక్యతా స్ఫూర్తి

కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు

**వన్‌టౌన్, అక్టోబరు 31:** భారతదేశంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కొనసాగించిన కృషి ఫలితంగానే ఐక్యతా స్ఫూర్తి కొనసాగుతోందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి వివిధ రాష్ట్రాల్లో ఉన్న వందలాది సంస్థానాలను దేశంలో విలీనం చేయటంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన తెగువ అమోఘమన్నారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, రాజకీయవేత్తగా, కేంద్ర మంత్రిగా దేశాభివృద్ధికి విశేషమైన సేవలు అందించారన్నారు. పటేల్ చొరవ, ధైర్య సాహసాలను నేటి రాజకీయ నేతలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలుత పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులతో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారా యణ, అధ్యాపకులు జె.పాండురంగారావు, కె.ప్రకాష్, ఎం.సాంబశివరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ కె.పి.పి.విజయభాస్కర్‌రావు, పాల్గొన్నారు.

**రాకేష్ పబ్లిక్ స్కూల్లో ...**

**చిట్టినగర్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కేఎల్‌రావు నగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్లో సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత లయన్ క్లబ్ సభ్యులు బలివాడ శివకుమార్ పట్నాయక్, ఎన్.వి.రావు, ఈశ్వర రావు, ఏబీవీపీ జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ పి.సాల్మాన్‌రాజు తదితరలు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శేషు, కార్తీక్ పలువురు ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో క్లబ్ సభ్యులు, విద్యార్థి సంఘం నాయకులు

ఆంధ్రజ్యోతి ABN Fri, 01 November 2019
https://epaper.andhrajyothy.com/c/45255898

# కెబిఎన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వన్‌టౌన్

భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కొనసాగించిన కృషి ఫలితంగానే ఐక్యతా స్ఫూర్తి కొనసాగుతుందని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్‌సిసి ఆధ్వర్యంలో 'జాతీయ సమైక్యతా దినోత్సవం' వేడుకలను ఆ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధునిగా, రాజకీయ వేత్తగా, కేంద్ర మంత్రిగా దేశాభ్యున్నతికి విశేషమైన సేవలందించారన్నారు. పటేల్ చొరవ, ధైర్యసాహసాలను నేటి రాజకీయ నేతలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలుత పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు జే.



**జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ప్రమాణం చేస్తున్న ప్రిన్సిపల్ నారాయణరావు తదితరులు**

పాండురంగారావు, కే. ప్రకాష్, ఎం. సాంబశివరావు తదితరులు పాల్గొనగా ఎన్‌సిసి ఆఫీసర్ కేపిటి విజయభాస్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

Fri, 01 November 2019
epaper.prajasakti.com/c/45256299

# ఆదర్శనీయుడు వల్లభాయ్ పటేల్



**విజేతలతో ఏబీవీపీ నేతలు**



**ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు**

**చిట్టినగర్:** దేశ సమగ్రత, సమైక్యతను ప్రపంచానికి చాటిచెప్పిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు కేఎల్‌రావు నగర్‌లోని రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేశారు. రాకేష్ పబ్లిక్ స్కూల్ అధినేత ఎన్వీ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్ పట్నాయక్, భారతీ విద్యా నికేతన్ కరస్పాండెంట్ ఈశ్వరరావు, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పి. లక్ష్మీ పాల్గొన్నారు.

**పటేల్ స్ఫూర్తిని కొనసాగించాలి**

**వన్‌టౌన్:** విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగించాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి వివిధ రాష్ట్రాల్లో ఉన్న వందలాది సంస్థానాలను దేశంలో విలీనం చేయడంలో పటేల్ చూపిన తెగువ అమోఘమన్నారు. తొలుత పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు జె.పాండురంగారావు, కె.ప్రకాష్, ఎం.సాంబశివరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ కేపీటీ విజయభాస్కర్ పాల్గొన్నారు.

**వన్‌టౌన్ శివాలయం వద్ద..**

వన్‌టౌన్ పాత శివాలయం సమీపంలోని పటేల్ విగ్రహానికి బీజేపీ నాయకులు, రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ ధియోదార్, నగర అధ్యక్షులు అడ్డూరి శ్రీరాంతదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, విజయవాడ పార్లమెంట్ కన్వీనర్ కిలారు దిలీప్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ పియూష్ దేశాయ్, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంగవీటి నరేంద్ర పాల్గొన్నారు. ఆరె కటిక పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులు పాతశివాలయం వద్ద పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోరాట సమితి అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు హరిమాణిక్యం, భక్తవత్సలం, కోశాధికారి సాబిన్ కార్ నరేష్ పాల్గొన్నారు.

**పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**పూర్ణానందంపేట:** సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని వైఎస్సార్ సీపీ నగర అధికార ప్రతినిధి పాలిమెట్ల శరత్ బాబు అన్నారు. పటేల్ జయంతి కార్యక్రమం పెజ్జోనిపేట ఆర్‌సీఎం స్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సాక్షి
Fri, 01 November 2019
https://epaper.sakshi.com/c/45255673